# మహనీయుల అడుగుజాడల్లో నడవాలి

- మంచిర్యాల కలెక్టర్ బదావత్ సంతోష్
- జిల్లా కేంద్రంలో సమైక్యతా ర్యాలీ




మంచిర్యాలలో 2కే రన్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్ బదావత్ సంతోష్

నస్పూర్/మంచిర్యాల అర్బన్, అక్టోబర్ 31 : విద్యార్థులు మహనీయులను ఆదర్శంగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడవాలని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. సర్దార్‌వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని మంగళ వారం మంచిర్యాల ఐబీ నుంచి జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల మైదానం వరకు కేంద్రీయ విద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన 2కే రన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం అనంతరం నిజాం సర్కారు పాలిస్తున్న హైద్రాబాద్ సంస్థానాన్ని నిజాంను ఎదిరించి దేశంలో సర్దార్ వల్లాభాయ్ పటేల్ విలీనం చేశారని తెలిపారు. దేశ తొలి ఉప ప్రధానిగా , హోంమంత్రిగా విశిష్ట సేవలందించారన్నారు. అనంతరం కల్టెరేట్‌లో అధికారుల చేత దేశ సమగ్రత, సమైక్యత, అంతర్గత భద్రతను కాపాడుతామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమాల్లో డీఆర్డీవో శేషాద్రి, డీపీవో వెంకటేశ్వర్‌రావు, ఎస్సీ కార్పొరేషన్ డీడీ దుర్గా ప్రసాద్, డీఏవో కల్పన, కేంద్రియ విద్యాలయం ప్రిన్సిపాల్ జే ప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**ఆర్టీవో కార్యాలయంలో..**

మంచిర్యాల ఏసీసీ, అక్టోబర్ 31 : సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా రవాణా శాఖ అధికారి కార్యాలయంలో అధికారులు, సిబ్బంది, వాహనదారులతో డీటీవో లెక్కల కిష్టయ్య ప్రతిజ్ఞ చేయించారు. ఎంవీఐ రాహుల్, సీనియర్ అసిస్టెంట్ ఆనంద్, సిబ్బంది, తదితరులున్నారు.

**గురుకుల మహిళా డిగ్రీకళాశాలలో..**

మంచిర్యాల అర్బన్, అక్టోబర్ 31 : సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ తీశారు. ఉపన్యాస పోటీలు నిర్వహించారు. అనంతరం ఏక్తా దివస్ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డీ సుమతి, వైస్ ప్రిన్సిపాల్ కే శివలీల, పీడీ ఎన్ పద్మ, ఎన్‌సీసీ అధికారులు వీ స్వప్న, ఎం జ్యోతి, రమాదేవి, ఏ భాగ్యలక్ష్మి, వీ దివ్య, కే అంజలి, అధ్యాపకులున్నారు.




బహుమతులు అందించిన కమాండెంట్ సయ్యద్ జమీల్ బాషా

**హాజీపూర్ మండలంలో..**

హాజీపూర్, అక్టోబర్ 31 : పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాస రచన పోటీలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు 13వ ప్రత్యేక తెలంగాణ పోలీస్ బెటాలియన్ కమాండెంట్ సయ్యద్ జమీల్ బాషా బహుమతులను అందజేశారు. అనంతరం ఏక్తా ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ రఘునాథ్ చౌహాన్, యూనిట్ వైద్యులు సంతోష్ సింగ్, శ్రీధర్, ఆర్ఎస్ఐలు కుమార స్వామి, మురళి, గోపి, శ్యామ్‌రావు, శ్రీనివాస్, రవి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




ర్యాలీ తీస్తున్న గురుకుల మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు



మంచిర్యాల ఏసీసీ : ఆర్టీవో కార్యాలయంలో..

**జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో..**

సర్దార్ వల్లబాయ్ పటేల్ రాష్ట్రీయ ఏక్తా దివస్‌ను పురస్కరించుకొని కార్యాలయ ముఖ్య కార్యనిర్వహణాధికారి నరేందర్ కార్యాలయ సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్లు సత్యనారాయణ, శ్రీనివాస్, బాల్‌కిషన్ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి ఓటేయండి

- ఇంటింటా ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు



మంచిర్యాలలోని గౌతమీనగర్‌లో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే దివాకర్‌రావు

మంచిర్యాలటౌన్, అక్టోబర్ 31: తొమ్మిదిన్నరేండ్లలో జరిగిన అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూడాలని, బీఆర్ఎస్‌కే ఓటు వేసి తనను గెలిపించాలని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు ప్రజలను కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మంచిర్యాల పట్టణంలోని జాఫర్‌నగర్, గౌతమీనగర్ ప్రాంతాల్లో ఆయన ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. బీఆర్ఎస్ పభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ముందుకు వెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇతర పార్టీలకు వేస్తే మీరు కష్టాల్లో పడినట్లేనని, కరెంటు ఇవ్వరని, నీళ్లు ఇవ్వరని, పథకాలన్నింటికీ మంగళం పాడుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గాదెసత్యం, వర్కింగ్ ప్రెసిడెంట్ హరికృష్ణ, కౌన్సిలర్లు నాంపల్లి మాధవి, సిరికొండ పద్మ, పోరెడ్డి రాజు, అంకం నరేశ్, నాయకులు పల్లపు తిరుపతి, కొండాల్‌రావు, రవీందర్‌రావు, చంద్రశేఖర్ హండే, వెంకటేశ్వరరావు, తోట తిరుపతి, శ్రీపతివాసు, కార్కూరి చంద్రమౌళి, తాజుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

**సాయికుంటలో..**

బీఆర్ఎస్ మంచిర్యాల అభ్యర్థి, ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు తరపున బీఆర్ఎస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ సుదమల్ల హరికృష్ణ ఆధ్వర్యంలో సాయికుంట వాడలో ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో షేక్ తాజ్‌బాబా, ఆవునూరి రవి, ఎర్రోళ్ల నరేశ్, ఆవునూరి బానయ్య, సుదమల్ల దామోదర్, నక్క తిరుపతి, మహేశ్, చిట్టిబాషా, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌లో చేరిన మాజీ కౌన్సిలర్**

మంచిర్యాల మున్సిపల్ మాజీ కౌన్సిలర్ ఖతాజీబీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఆమెకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. దాంతోపాటే ఆమెను 29వ వార్డు పార్టీ మహిళా అధ్యక్షురాలిగా కూడా నియమించారు. ఎమ్మెల్యే దివాకర్‌రావు గెలుపుకోసం తాను కృషిచేస్తానని ఖతీజాబీ తెలిపారు. ఈ కార్యక్రమంలో 29వ వార్డు కౌన్సిలర్ చైతన్యరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు సత్యపాల్‌రెడ్డి, వదూద్, తదితరులున్నారు.




మంచిర్యాల టౌన్ : ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన ఖతీజాబీ

**శ్రీరాంపూర్‌లో..**

శ్రీరాంపూర్, అక్టోబర్ 31 : నస్పూర్ 1వ వార్డు సుందరయ్యనగర్, సీసీసీలో వాడ వాడలా, ఇంటింటా తిరిగి బీఆర్ఎస్ ప్రభుత్వ పథకాలను నస్పూర్ మున్సిపల్ చైర్మెన్ ఇసంపెల్లి ప్రభాకర్, నడిపెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ విజిత్‌రావుతో కలిసి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఆక్కూరి సుబ్బయ్య, కార్యదర్శి మేరుగు పవన్, ఉపాధ్యక్షుడు నౌండ్ల సంతోష్‌చారి, కౌన్సిలర్లు బండి పద్మ, వంగ తిరుపతి, బౌతు లక్ష్మి, మర్రి రాజమౌళి, హైమద్, బడికె లక్ష్మి, మహిళా పట్టణ అధ్యక్షురాలు రౌతు రజిత, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు కే సురేందర్‌రెడ్డి, కేంద్ర ఉపాధ్యక్షుడు అన్నయ్య, కేంద్ర చర్చల ప్రతినిధి ఏనుగు రవీందర్‌రెడ్డి, నాయకులు కాశీరావు, రఫీఖ్‌కాన్, నోముల నరేందర్‌రెడ్డి, కందుల ప్రశాంత్, రమణ, సోహెల్ ఖాన్, సోమిశెట్టి సాయి, రవిగౌడ్, మాజీ సర్పంచులు కమలాకర్‌రావు, గుంట జగ్గయ్య, పానుగంటి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



మంచిర్యాలలో మసీద్‌వాడలో ప్రచారం చేస్తున్న హరికృష్ణ



శ్రీరాంపూర్ : సుందరయ్యనగర్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు

## దండేపల్లిలో పోలీసుల కవాతు



కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

దండేపల్లి, అక్టోబర్ 31: ప్రజలకు ఓటు అనేది భారత రాజ్యాంగం కల్పించిన ప్రథమ హక్కు అని లక్షెట్టిపేట సీఐ కృష్ణ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో దండేపల్లి మండలంలో ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేసుకునేందుకు పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఓటర్లను ఎలాంటి ప్రలోభాలకు గురి చేసిన భయ భ్రాంతులకు గురి చేసినా ఇబ్బంది పెట్టినా పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. సుమారు 50 మంది సీఆర్‌పీఎఫ్ పోలీసులతో దండేపల్లి మండలం వెల్గనూర్ నుంచి ద్వారక, మ్యాదరిపేట, మామిడిపల్లి నుంచి దండేపల్లి వరకు ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌పీఎఫ్ కమాండెంట్ మంజుల, దండేపల్లి, జన్నారం, లక్షెట్టిపేట ఎస్ఐలు ప్రసాద్, సతీశ్, లక్ష్మణ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సర్వసభ్య సమావేశం వాయిదా

దండేపల్లి, అక్టోబర్ 31: దండేపల్లి ఎంపీపీ గడ్డం శ్రీనివాస్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించాల్సిన మండల సర్వసభ్య సమావేశం కోరం లేకపోవడంతో వాయిదా పడింది. మరుసటి సర్వసభ్య సమావేశం తేదీని త్వరలో వెల్లడించనున్నట్లు ఎంపీడీవో మల్లేశం తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో ఎంపీటీసీలు, సర్పంచ్‌లు తమ పార్టీల ఎన్నికల ప్రచారంలో ఉండడంతో సమావేశానికి రాలేదని తెలిసింది.

## వనితా వాక్కు సంస్థ వార్షికోత్సవం

మంచిర్యాల అర్బన్, అక్టోబర్ 31 : వనితా వాక్కు సంస్థ ఏర్పడి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళ వారం పట్టణంలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 'ఆడపిల్లలు, మహిళల రక్షణ – సాధికారత స్థితి గతుల'పై వ్యాసం రాసిన విద్యార్థులను ఘనంగా సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి వేడకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌జీవో ఫౌండర్ రంగు వేణు కుమార్, గౌరవ అధ్యక్షురాలు జ్యోత్స్న, తాళ్లపల్లి కవిత, కుర్మ సునీత, ప్రధాన కార్యదర్శి మంజుల, పట్టణ అధ్యక్షురాలు చందన, పనగట్ల పద్మ, పద్మా రెడ్డి, తేజస్విని, దేవిక, ఉమా, పింకీ, శ్రీదేవి, రోజా తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలి

- మంచిర్యాల డివిజన్ ఆరోగ్య అధికారులు



మాట్లాడుతున్న ఆరోగ్య శాఖ అధికారులు

హాజీపూర్, అక్టోబర్ 31 : జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని మంచిర్యాల డివిజన్ ఆరోగ్య అధికారులు సిహెచ్‌వో రామ్మూర్తి, హెల్త్ ఎడ్యుకేటర్ అల్లాడి శ్రీనివాస్, సబ్ యూనిట్ అధికారి నాందేవ్ అన్నారు. మంగళవారం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన జాతీయ నాణ్యతా ప్రమాణాల ప్రకారం కోసం సంసిద్ధత సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన మంచిర్యాల డివిజన్ ఆరోగ్య అధికారులు మాట్లాడుతూ జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమం, జాతీయ దృష్టిలోప నివారణ, జాతీయ అయోడిన్‌లోప అనర్థాల నియంత్రణ, వ్యాధి నిరోధక టీకాలు, జాతీయ క్షయ నిర్మూలన, జాతీయకుష్ఠు నిర్మూలన, హెచ్ఐవీ/ఎయిడ్స్, పాఠశాల ఆరోగ్య, జాతీయ అసంక్రమిత వ్యాధులు, వ్యాధుల నిఘా, మానసిక ఆరోగ్య, వయోవృద్ధుల ఆరోగ్య కార్యక్రమాలకు సంబంధించిన రిజిస్టర్ రికార్డుల నిర్వాహణ గురించి ఏఎన్ఎంలకు వివరించారు. అన్ని జాతీయ కార్యక్రమాలపై సిబ్బందికి అవగాహన కల్పించారు. నాణ్యతా ప్రమాణాల ధ్రువీకరణ కోసం అన్ని విధాలుగా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సూపర్‌వైజర్ పద్మ, జిల్లా నాణ్యతా ప్రమాణాల మేనేజర్ శివ కుమార్, అన్ని ఉపకేంద్రాల ఏఎన్ఎంలు, ల్యాబ్ టెక్నీషియన్ ప్రసాద్, హెల్త్ అసిస్టెంట్ రమేశ్, ఎంఎల్‌హెచ్‌సీ సాయి ప్రసన్న, ఫార్మసిస్టు రమాదేవి పాల్గొన్నారు.